క్లుప్తంగా

విలీన ప్రక్రియ పూర్తిచేయాలి

- ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలి
- ఈయూ నాయకుల డిమాండ్



ఫ్లెక్సీ ఆవిష్కరణలో టీఎస్ఆర్టీసీ ఈయూ నేతలు

సిరిసిల్లటౌన్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని టీఎస్ఆర్టీసీ ఈయూ సిరిసిల్ల డిపో నేతలు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 21న తలపెట్టిన 'చలో బస్‌భవన్' కార్యక్రమం ఫ్లెక్సీని సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. చట్టప్రకారం ఆర్టీసీలోని ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని, ఆర్పీఎస్ బాండ్ల డబ్బులను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 వేతన సవరణ బకాయిలు చెల్లించి, అలవెన్సులు పెంచాలని కోరారు. రీజినల్ సభ్యులు పి.దేవయ్య, సీహెచ్ బానయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

'ప్రైవేట్'లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

సిరిసిల్లటౌన్: ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో గాడితప్పిన విద్యావ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులన్నీ భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నాయకులు మచ్చ రమేశ్, అంగూరి రంజిత్, రాము, రామారావు, వెంకటేశ్, హేమంత్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

సిరిసిల్ల కల్చరల్: భారతీయ వైమానిక దళంలో ఎయిర్‌మెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జులై 3నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్, కాన్పూర్, కర్నాటకలోని బెంగళూర్‌లో జరిగే ఈ రిక్రూట్‌మెంట్‌లో అవివాహిత మహిళలు, పురుష అభ్యర్థులు సంగీతకారులుగా చేరే అవకాశాల కోసం పాల్గొనవచ్చని జిల్లా క్రీడల అధికారి అజ్మీర రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, ఏదైనా సంగీత పరికరాన్ని ప్లే చేసే సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి హిందుస్తానీ, కర్నాటిక్ సంగీతంలో డిప్లొమా చేసి ఉండాలన్నారు. జూన్5 లోపు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ కోరారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు సకాలంలో చెల్లించాలన్నారు. ఆరు నెలలుగా కాంగ్రెస్ సర్కారు విద్యా వ్యవస్థను పట్టించుకోవడం లేదని, నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విడుదల చేయాలన్నారు. నాయకులు మట్టె శ్రీనివాస్, ఒగ్గు అరవింద్, సామల శ్రీకాంత్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారులో పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రెంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఏఎస్సై కిషన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

చందుర్తి: మండలంలోని తిమ్మాపూర్‌లో సీతాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలతో పాటు తలంబ్రాలను ఎడ్ల కిషన్ దంపతులు అందజేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి కల్యాణం వైభవంగా సాగింది. గ్రామానికి చెందిన భక్తులే కాకుండా రామన్నపేట, ఆశిరెడ్డిపల్లె, పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఒడిబియ్యం, కట్న కానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పోలీసులకు ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డిని కించపరుస్తూ..వాట్సాప్ గ్రూప్‌లో పోస్టులు పెట్టిన మండలంలోని రాజన్నపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నమిలికొండ శ్రీనివాస్‌పై సోమవారం కాంగ్రెస్ నాయకుడు ఉడుగుల సురేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజన్నపేట గ్రామం పేరిట ఉన్న గ్రూప్‌లో సీఎంను కించపరుస్తూ శ్రీనివాస్ పోస్టులు పెడుతున్నట్లు సురేందర్ తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, పాతూరి భూపాల్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమాకాంత్‌ను కలిసి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

- పాదచారులు, వాహనదారుల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



వేములవాడలో ఫుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటు చేసిన సామాన్లు

వేములవాడ: రూ. 3 కోట్లతో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి పాపన్నచౌక్, మల్లారం జంక్షన్ వరకున్న ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, దానిపై ఫుట్‌పాత్ నిర్మాణం చేపడుతున్నారు. అయితే కొన్నిచోట్ల ఫుట్‌పాత్ పూర్తయినా మరికొన్ని చోట్ల పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కొందరు దుకాణదారులు తమ షాపుల ముందున్న ఫుట్‌పాత్‌లపై మెట్లు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. ఇదిలా ఉండగా మరికొందరు వ్యాపారులు తమ దుకాణాల సామాన్లన్నీ ఫుట్‌పాత్‌పైనే ఏర్పాటు చేసి పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇదంతా తెలిసీ కూడా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మిగతా వ్యాపారులు సైతం ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురికాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నిబంధనలు పాటించాలి



ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను నిబంధనల మేరకు వాడుకోవాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారులు మెదలాలి. కానీ ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. దుకాణాల ముందు పెద్దఎత్తున ఆక్రమణలు చేపడుతూ వ్యాపారాలు కొనసాగుతున్నాయి.

– దుర్గం పర్శరాం, వేములవాడ

చర్యలు తీసుకుంటాం



ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. తమ సిబ్బందితో ఆక్రమణలకు గురైన వాటిని కూల్చివేయిస్తాం. ఫుట్‌పాత్‌లపై సామన్లు పెట్టొద్దు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలి. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.

– అన్వేశ్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ

యువత క్రీడల్లోనూ రాణించాలి



కోనరావుపేట: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ వేంకటేశ్వర్లు



బోయినపల్లి: మాట్లాడుతున్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్

కోనరావుపేట: యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి కబడ్డీ–వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, సింగిల్‌విండో డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి, నాయకులు గొట్టె రామచంద్రం, మిర్యాల్‌కార్ బాలాజీ, రాస రవీందర్‌రెడ్డి, నోముల భాస్కర్, మోతుకు మోహన్, రమణారెడ్డి, మాందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు కలుగుతుందని చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఎస్సై సిరిసిల్ల అశోక్‌తో కలిసి ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు బానిసకాకుండా చదువు, క్రీడలపై దృష్టిసారించాలన్నారు. పీఈటీలు గాజుల వేణు, సుంచు అనిల్, లంకదాసరి రవి, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని యవకులు క్రీడలపై ఆసక్తి చూపాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సై పృథ్వీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యునైటెడ్ అగెనెస్ట్ డ్రగ్స్ కమ్యూనిటీ స్పోర్ట్స్ మీట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పృథ్వీధర్, హెచ్‌సీ గంగారాం, పీసీలు, పీఈటీలు బోయిని సంపత్, నరహరి, అనిల్, నాన్య, సీనియర్ క్రీడాకారులు మాధవరెడ్డి, కంబోజి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. మండలంలోని మల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. మండల స్థాయిలో రాణించి ప్రథమ బహుమతి పొందిన జట్టుకు జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోలీస్‌సిబ్బంది. క్రీడాకారులు పాల్గొన్నారు.

'సెస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి'



విద్యుత్ సిబ్బంది నరికివేసిన చెట్లు

ఎల్లారెడ్డిపేట: తన భూమిలోని టేకుచెట్లలో నాలుగింటిని అనుమతి లేకుండా పీఎంఐ పేరుతో సెస్ సిబ్బంది నరికివేశారని వెంకటాపురం గ్రామ రైతు గొట్టె రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశాడు. సందరు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకటాపూర్ – రగుడు బైపాస్‌రోడ్డు సమీపంలో తన 15 గుంటల వ్యవసాయ భూమిలో 500 టేకుచెట్లను పెంచుతున్నట్లు తెలిపారు. నాలుగు టేకుచెట్లను సెస్ సిబ్బంది ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, అనుమతి తీసుకోకుండానే నరికివేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

డ్రంకెన్ డ్రైవ్‌లో 21 మందికి జరిమానా

తంగళ్లపల్లి: మండల పరిధిలో మద్యంతాగి వాహనాలు నడిపిన 21 మందిని సిరిసిల్ల మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా వారికి జరిమానా విధించినట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. 21 మందిలో ఒక్కరికి రూ.2 వేలు, ఏడుగురికి రూ.1500 చొప్పున, 13 మందికి రూ.1000 చొప్పున మొత్తం రూ.25,500 జరిమాన విధించినట్లు పేర్కొన్నారు.

హెచ్ఎం పోస్టులు భర్తీ చేయాలి

సిరిసిల్లటౌన్: ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న హెడ్‌మాస్టర్ల పోస్టులను భర్తీ చేయాలని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బీసీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదివేల ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు భర్తీ చేయాలని, 2010కి ముందు నియామకమైన ఎస్జీటీలకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వికృతి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పులి రామ్‌గోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల సుధాకర్, తాటికొండ కృష్ణహరి, పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజిని ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి బీఏ హానర్స్ ఫ్యాషన్ డిజైన్, బీఏ హానర్స్ ఇంటీరియర్ డిజైన్, బీఏ హానర్స్ ఫొటోగ్రఫీ కోర్సులు ఉన్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినులు ఇంటర్, టెన్త్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 30లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9502082958 లో సంప్రదించాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అనుమతులు ఇవ్వాలి

కోనరావుపేట: మండలకేంద్రంలో ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అనుమతులు ఇవ్వాలని ప్రజలు ఆందోళన చేశారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. మండలకేంద్రంలో ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి ఇసుక లేక ఇబ్బందులున్నాయని, అధికారులు స్పందించి గ్రామంలో ఇసుకకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై తహసీల్దార్ విజయప్రకాశ్ రావును వివరణ ఎన్నికల కోడ్‌తో ఇసుకకు అనుమతి ఇవ్వలేదని, సోమవారం కనగర్తి మూలవాగు నుంచి అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.

యూనిఫామ్స్ సకాలంలో అందించాలి

బోయినపల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించాల్సిన యూనిఫామ్స్ సకాలంలో అందించాలని ఐకేపీ డీపీఎం సుధారాణి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఆర్ఎంఎస్, విలాసాగర్‌లోని శివజ్యోతి మహిళా కుట్టు శిక్షణ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. మండలంలో మొత్తం 2,121 యూనిఫామ్స్ పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 158 పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 11వ తేదీలోగా పూర్తిచేసేలా కుట్టుశిక్షణ కేంద్రాల నిర్వాహకులను డీపీఎం ఆదేశించారు. ఐకేపీ ఏపీఎం జయసుధ, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

రుద్రంగి: ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి అన్నారు. సోమవారం నాయకులతో కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. త్వరగా ధాన్యం కొనుగోళ్ల పూర్తిచేయాలని సూచించారు.

ఆది శ్రీనివాస్‌కు సన్మానం



ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

వేములవాడ: దుబాయ్‌లోని అబుదాబిలో యూఏఈ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వివేక్, కార్యవర్గ సభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. సీఎం రేవంత్‌రెడ్డితో గల్ఫ్‌లోని ప్రవాసభారతీయులు, తెలంగాణ నుంచి వచ్చిన వారి కష్టాలను వివరిస్తామని ప్రభుత్వవిప్ భరోసా నిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



చెక్కు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారావు

వేములవాడరూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీనర్సింహారావు అన్నారు. వేములవాడ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాముల పర్శయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం అందజేశారు. జెడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీ రవిచంద్రరావు, నాయకులు రమణారావు, హరికృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట శ్రీనివాస్, రవి, అరుణ్, మహేశ్, శ్రీకాంత్, పర్శరాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: జిల్లాలోని బెస్ట్ అవేలబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం గిరిజన విద్యార్థులకు ఐదు సీట్లు కేటాయించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడో తరగతిలో లంబాడా బాలురు, బాలికలు, ఎరుకల బాలురకు ఒక సీటు చొప్పున, ఐదో తరగతిలో లంబాడ బాలురకు ఒకటి, 8వ తరగతిలో బాలికలకు ఒక సీటు చొప్పున కేటాయించామన్నారు. ఏడాదికి రూ.2లక్షలు వార్షికాదాయం మించని జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. సరైన ధ్రువపత్రాలతో జూన్6 లోపు కరీంనగర్‌లోని గిరిజన సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 9652118867 లో సంప్రదించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

చందుర్తి: చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బంటు ఆనందం నాలుగురోజుల క్రితం మృతిచెందాడు. దుబాయ్‌లో ఉన్న అదే గ్రామానికి చెందినవారు బాధిత కుటుంబానికి నగదుతో పాటు బియ్యం అందించాలని కోరగా గ్రామ యువకులు మదాల అబ్రమం, మాదం బాబు, లోకోజి సతీశ్, గొర్రె నందు, బండపల్లి వినిత్, కొడగంటి గంగాధర్, మూడపల్లి ముఖేశ్ రూ.15వేల నగదుతోపాటు క్వింటాల్ బియ్యం అందజేశారు.

గోశాలకు పశుగ్రాసం వితరణ

వేములవాడరూరల్: వేములవాడ రాజన్న ఆలయ గోశాలకు ప లువురు సోమవారం పశుగ్రా సం అందించారు. చొ ప్పదండికి చెందిన బుర్ర మల్లేశం 1800 కిలోలు, నెట్టుకుమార్ 1800, ఈడుగురాళ్ల కనకయ్య 1800 కిలోలు, భూపాలపట్నంకు చెందిన క్లొం రాజశేఖర్‌రెడ్డి 1800 కిలోల వరిగడ్డిని దేవస్థాన ఆవులు, కో డెలకు అందించినట్లు అధికారులు తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని డేకేర్ సెంటర్‌లోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఎస్ఆర్ఐ రాధారపు సత్యం జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం ఆధ్వర్యంలో డేకేర్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. రాజిరెడ్డి, సింగారం దేవరాజు, ఎంపీటీసీ మధు, పమోద్, ఆశీర్వాదం , లయన్స్ క్లబ్ సెక్రటరీ నాయిని భాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా కేబినెట్ మెంబర్ నంది కిషన్, లయన్స్ క్లబ్ బాధ్యులు రావుల ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

'పద్మ' అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల: జాతీయస్థాయిలో 'పద్మ' అవార్డులు–2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిరిసిల్ల చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎం.సాగర్ సోమవారం తెలిపారు. జిల్లాలోని చేనేత కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2025, జనవరి 26న అందజేసే పద్మ అవార్డుల కోసం నైపుణ్యం ఉన్న చేనేత, అనుబంధ రంగాల కార్మికులు వివరాలతో ఈనెల 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆదరఖాస్తును సిరిసిల్ల జౌళిశాఖ సహాయ సంచాలకుల ఆఫీస్‌లో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు సిరిసిల్ల జౌళిశాఖ ఆఫీస్‌లో సంప్రదించాలని కోరారు.

విదేశీ విద్యకు సర్కార్ చేయూత

సిరిసిల్లకల్చరల్: రానున్న విద్యాసంవత్సరంలో విదేశాల్లో చదవాలనుకునే గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సోమవారం ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ స్థాయి, పీహెచ్‌డీ, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు పొందే గిరిజన విద్యార్థులు ప్రభుత్వ సాయం పొందేందుకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హులైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోస్టర్స్, రీల్స్ పోటీల్లో ప్రతిభ



గిరిజన ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు

తంగళ్లపల్లి/వేములవాడ రూరల్: అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన పోస్టర్స్, రీల్స్ పోటీల్లో తంగళ్లపల్లి గిరిజన డిగ్రీ ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కె.రజిని తెలిపారు. తెలంగాణ టూరిజం, ఐఐటీ హైదరాబాద్, కోమోస్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో రీల్స్ విభాగంలో మొదటి బహుమతి అఖిల, గాంధారికోట మంచిర్యాల జిల్లా అంశంపై మొదటి బహుమతి సమీరా, రీల్స్ విభాగంలో రెండో బహుమతి సాయిప్రియ, రామప్ప దేవాలయం అంశంపై రెండో బహుమతి సుమలత, వేములవాడ భీమేశ్వర ఆలయ అంశంపై మూడో బహుమతి దీపిక, నందిని, పోస్టర్స్ విభాగంలో నాయకపోడు తెగల పోస్టర్‌కు రెండో బహుమతి శ్రీదేవికి లభించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రజిని, వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధు, ఇంటీరియర్ డిజైన్‌శాఖ అధ్యక్షురాలు తపస్విత, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

స్కిల్ ఇండియా జాతీయ స్థాయిలో ప్రతిభ



నేరెళ్ల అశ్విని

వేములవాడలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని నేరెళ్ల అశ్విని జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో ప్రతిభ కనబరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ తెలిపారు. హోటల్ రిసెప్షన్ విభాగంలో బెంగళూరు, ఢిల్లీల్లో నిర్వహించిన ఇండియా స్కిల్స్–2024 పోటీల్లో పాల్గొన్న అశ్విని నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. మెడల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కించుకున్నట్లు తెలిపారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామల, అధ్యాపకులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి



ముస్తాబాద్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



రుద్రంగి : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కోనరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అకాలవర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లు జరిగేలా చూడాలని మండలశాఖ అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెంద్రం శ్రీనివాస్, నాయకులు మోతుకు మోహన్, బొల్లారం తిరుపతి, సురేశ్, నాగరాజు, మిర్యాల్‌కార్ బాలాజీ, తదితరులు కోరారు.

ముస్తాబాద్: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని మండలకేంద్రంలో తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ఇప్పటివరకు అందించలేదన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, జిల్లా కార్యదర్శి సంజీవ్, మెంగని మహేందర్, కరెడ్ల రమేశ్‌రెడ్డి, తదితరులున్నారు.

చందుర్తి: కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందించారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చింతకుంట గంగాధర్, సిర్రం తిరుపతి, పేరుగ గంగరాజు, రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, ఒరుగంటి విజయ్, మర్రి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొర్రీలు లేకుండా కొనుగోళ్లు పూర్తిచేయాలని బీజేపీ మండల నాయకులు తహసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు ఉదారి నర్సింహచారి, గంగిపెల్లి స్వామికుమార్, ఎడపల్లి పర్శరాం, రాజూరి కిరణ్, బోగోజి గంగాధర్ చారి, అమిరిశెట్టి గంగయ్య, తదితరులున్నారు.

,రుద్రంగి రైతుభరోసా పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం రైతుల నడ్డి విరిచేలా తయారైందని బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ ఆరోపించారు. మండలశాఖ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి, నాయకులు గణేశ్, రవీందర్ రెడ్డి, బోయిని రాజు, మీసాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందించారు. మండలప్రధాన కార్యదర్శులు లకావత్ తిరుపతి, పోతారం నరేశ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి భూక్యా రమేశ్, పేరం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా బీరప్ప కల్యాణం

చందుర్తి/కోనరావుపేట: మండలంలోని రామరావుపల్లెలో సోమవారం బీరప్ప కామరతి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, సనుగుల సింగిల్‌విండో అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెద లక్ష్మీనర్సింహారావు, యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి ఈర్లపెల్లి రాజు, పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కోనరావుపేట మండలంలోని సుద్దాలలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీనర్సింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.